అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 1
శుక్రవారం 05 మే 2023

కస్తుర్బాలో బదిలీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కస్తుర్బాలో ఉద్యోగులు ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో దుర్గా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కస్తూరిభా బాలికల పాఠశాలలో సమ్మతి ఉన్న స్పెషల్ ఆఫీసర్ (50) పిజీసిఆర్టి, సిఆర్టి, పిఈటి, ఏఎన్ఎం, అకౌంటెంట్ మహిళ ఉద్యోగులు ప్రస్తుతం ఉన్న కె.జి.బి.వి నుండి ఇతర కేజీబివిలకు మార్చు కునేవారు తమ అభ్యర్థనలను సమగ్ర http:// transfers.cdse.telangana.gov.in నందు ఈనెల 06 నుండి 09 వరకు సమర్పించవలసి ఉంటుందని ఈ ప్రక్రిను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన సమగ్ర వివరాలు, సూచనలు మార్గదర్శకాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు.

కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఎరాజ్‌పల్లి-ఎడపల్లి గ్రామాల మధ్య గల రహదారిపై కల్వర్టు నిర్మాణానికి జడ్పీటీసీ లక్ష్మి గురువారం భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఎరాజ్‌పల్లి నుంచి ఎడపల్లి మండలానికి వెళ్లే రహదారిని ప్రభుత్వం రెండు లైన్ల రోడ్లుగా విస్తరించడానికి చర్యలు చేపట్టడంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా రహదారి విస్తరణకు దానికి తగినట్లు 40 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయి, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, ఎడపల్లి ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, మండలాధ్యక్షులు గోగినేని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, మాణిక్ ఎల్లయ్య యాదవ్, నాయుడు పోతన్న, శంకర్‌గౌడ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్‌ల కొర్రీలు

ధాన్యం తిప్పి పంపుతున్న వైనం

- తడిచిన ధాన్యమూ తీసుకోవాలని ఒక వైపు అధికారుల ఆదేశాలు
- మరో వైపు రైస్‌మిల్లర్‌ల ఆగడాలు
- రైతుల గోస పట్టించుకోని రైస్ మిల్లర్లు
- స్పీకర్ పోచారం స్పందించాలని రైతుల వినతి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు వరి ధాన్యం విక్రయించేందుకు రైతులు అరిగోస పడుతున్నారు. గత వారం రోజుల నుంచి అకాల వర్షంతో వరి ధాన్యం మొలకెత్తడంతో రైతులు కన్నీరు మున్నీరు కాగా. తేమ శాతం పేరుతో రైస్ మిల్లర్లు విక్రయించిన ధాన్యం బస్తాలను తీసుకోకపోవడంతో రైతులు వాపోతున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో అలాట్మెంట్ అయిన రైస్ మిల్లులకు తరలిస్తుండగా తేమ శాతం పేరుతో లారీలను అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మీరెందుకు అడ్డుకుంటున్నారని రైస్ మిల్లర్‌లను ప్రశ్నించగా అవి ఏమీ మాకు తెలియవని మాకు తేమశాతం ఉంటేనే లారీలకు అనుమతిస్తామని రైస్ మిల్లర్లు కరాకండిగా చెప్పేస్తున్నారు. బుధవారం రాత్రి నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి రైస్ మిల్లు యజమాని ధాన్యం లారీని అడ్డుకోవడంతో రైతులు, రైస్ మిల్ యజమానితో వాగ్వాదం పెట్టుకు న్నారు. ఎవరు చెప్పినా వినేది లేదంటూ రైస్ మిల్ యజమాని భీష్మించుకుని కూర్చున్నారు.



రైస్‌మిల్ ఎదుట నిలిచిన ధాన్యం లారీ

గురువారం ఉదయం దుర్కి గ్రామంలో మరో రైస్‌మిల్ యజమాని లారీలను అడ్డుకోవడంతో, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని రైస్ మిల్లర్లతో మాట్లాడారు. తేమ శాతం ఉంటే అనుమతిస్తామని పలు రైస్ మిల్లర్లు తెలిపారు.

ఒకవైపు అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటను నేలపాలు కాగా, కోతలు పూర్తయి కొనుగోలు కేంద్రాలకు, కల్లాలకు చేరిన వరి ధాన్యాన్ని తేమ ఉందని, తడిసిందని రైస్ మిల్లర్లు కొర్రి పెడుతున్నారు. రైస్ మిల్లు వద్ద రైతులు వరి ధాన్యాన్ని తీసుకెళ్తే కొనుగోలు చేయడం లేదని, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. రైస్ మిల్లు యజమాన్యం నిర్లక్ష్యంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. ఈ విషయమై మిల్లర్ల యజమాన్యంతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే అందుబాటు లోకి రావట్లేదని గుమాస్తాలు పేర్కొంటున్నారు. ధాన్యం లారీలను రెండు మూడు రోజులు నిరీక్షించేలా చేసి ధాన్యంలో కోతలు విధిస్తూ దోపిడీ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల నుంచి వర్షం నిలిచిపోవడంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడం ఎండిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం పనులు జోరుగా సాగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మిర్జాపూర్ గ్రామంలో అర్ధరాత్రి వరకు ఉండి ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు అక్కడే ఉండి రైతులకు అండగా నిలిచారు. అకాల వర్షంలతో రైతులు కన్నీరు మున్నేరు తుండగా రైస్ మిల్లర్ల ఒత్తిడిలు ఎక్కువయ్యాయని వెంటనే స్పీకర్ స్పందించి ఈ రైస్ మిల్లర్ల సమస్యను స్పీకర్ పరిష్కరించాలని రైతుల కోరుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అన్‌లోడ్ చేసుకోకపోవడంతో రైస్‌మిల్ ఎదుట నిలిచిన ధాన్యం లారీలు

రైస్‌మిల్లర్లు తడిసిన ధాన్యాన్ని తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశం

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో గురువారం యాసంగి ధాన్యం కొనుగోళ్లపై బాన్సువాడ నియోజకవర్గం మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు దించుకోవాలని తెలిపారు. తడిసిన ధాన్యం తీసుకోకపోతే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. లక్ష్యానికి అనుకూలంగా మిల్లింగ్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని సహకార, వ్యవసాయ అధికారులు అంచనా వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, ప్రతినిధులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్



మొలక వచ్చిన మొక్కజొన్నలను చూపుతున్న రైతు

మొలకెత్తిన మొక్కజొన్న

నవతెలంగాణ-బోధన్

గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మొక్కజొన్న రైతు విలవిల్లాడుతున్నారు. వేల రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన మొక్కజొన్న చేతికొచ్చే దశలో అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలూర మండలం కొప్పర్తి క్యాంపు గ్రామానికి చెందిన రైతు బుజ్జి తనకున్న రెండు ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంట మొలకెత్తిందని రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. రెండెకరాలలో 80 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్నకు మొలకలు రావడంతో ధర రావడం కష్టమని తన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెట్టుబడి పెట్టిన డబ్బులు వచ్చే పరిస్థితి లేదని, తమను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు.

కన్నీటి మేఘమా..

పొద్దుగల్ల లేచి చూస్తే.. పంటంతా పచ్చిగాయే
మాయదారి ఆనలొచ్చి.. పంటంతా కొట్టుకపోయే
తిన్న తిండి సయిలేక.. అన్నదాత ఆగమాయే
బాకీ చేసి పంట యేస్తే ..పెట్టుబడి కొట్టుకుపోయే
కంటికి నిద్ర లేక రోజంతా కష్టపడినా..
ఇల్లు గడిచే దారి లేదు.. వాన దేవునికి కరుణ లేదు
గంగను నెత్తిన పెట్టిన శివుడా.. కాస్తైనా కనికరం లేదా
పానం పోసిన నీవే.. ఆగం చేస్తున్నావా

రచన

లింబూరి లక్ష్మణ్(తేజ)
జర్నలిస్టు, నవతెలంగాణ. బోధన్

నృత్య కళాక్షేత్రం ప్రారంభం

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ గడికోట ట్రస్ట్, కోట వారసులు కామినేని అనిల్, శోభన, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో గడికోటలో నృత్య కళాక్షేత్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గడి కోట వారసులు కామినేని అనిల్ శోభన మాట్లాడుతూ.. మన దేశం సంస్కృతి, సంప్రదాయం కళలు అంతరించిపోతున్న తరుణంలో యువతీయువకులు వాటిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గడికోటలో మహిళలు, చిన్నారులకు ఉచితంగా శాస్త్రీయ నృత్యం, కూచిపూడి, భరతనాట్యం నేర్పిస్తామని అనిల్ కామినేని శోభన తెలిపారు. కూచిపూడి శిక్షకురాలు హిమబిందు ఆధ్వర్యంలో శిక్షణను అందిస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి స్థాయిలో కళలను నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు శ్రీనివాస్, భూలక్ష్మి, ట్రస్ట్ మేనేజర్ బాబ్జి పాల్గొన్నారు.



నృత్య శిక్షణకు హాజరైన ఔత్సాహికులు

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

- క్వాలిటీగా లేవంటు కార్మికుల పెదవి విరుపు



మహిళా కార్మికులకు చీరలు అందజేస్తున్న మేయర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ గురువారం దుస్తులు పంపిణీ చేపట్టారు. కాగా దుస్తులు క్వాలిటీగా లేవంటూ పలువురు కార్మికులు ఆరోపించారు. తాము ఎండలో పని చేస్తామని ఈ చీరలు కట్టుకుంటే తాము ఇబ్బంది పడుతామని అసలే ఎండలు వీపరీతంగా ఉన్నాయని ఈ చీరలు కట్టుకుంటే తాము ఇబ్బందులు పడుతామని తమకు క్వాలిటీ చీరలు ఇవ్వాలని మహిళా కార్మికులు కోరారు. ఈ దుస్తులు తీసుకోవాలని సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు సంబంధిత సిబ్బంది బలవంతంగా పెట్టినట్టు కార్మికులు ఆరోపించారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- జన ఆరోగ్య సమితి జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందేలా అన్ని స్థాయిలలో అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, హెల్త్ వెల్ నెస్ సెంటర్లు, ఆసుపత్రులలో వైద్య సేవల తీరు, నిర్వహణ, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీలు(హెచ్‌డీఎస్)గా కొనసాగిన వాటిని ప్రస్తుతం జన ఆరోగ్య సమితిగా మార్చినట్టు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేస్తూ సబ్ సెంటర్, పీ హెచ్ సి, యుపీహెచ్‌సి, హెల్త్ వెల్ నెస్ సెంటర్, జిల్లా ఆసుపత్రుల వరకు అన్ని స్థాయిలలో జన ఆరోగ్య సమితి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనలు అనుసరిస్తూ క్రమం తప్పకుండా ప్రతీ నెల సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజలకు అందుతున్న వైద్య సేవల తీరును క్షుణ్ణంగా సమీక్షించాలని సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసు కుంటూ సేవలను మెరుగుపర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన సమయాల్లో వైద్య సేవల తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కేంద్రంలోనూ సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. నీటి వసతి, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిం చాలని, ఈ మేరకు ఆరోగ్య కేంద్రాల నిర్వహణ కోసం నిధులు పెంచడం జరిగిందని తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకతను పాటిస్తూ, సోషల్ ఆడిట్ జరిపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, డీడబ్ల్యుఓ సుధారాణి పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

కంటివెలుగు క్యాంప్ ప్రారంభం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబక్బంది

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి మాట్లాడుతూ.. గ్రామస్తులు ప్రభుత్వం అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు.

సీబీఆర్టీ (ఏఈఈ) రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారుల సూచన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వివిధ శాఖల్లో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏ.ఈ.ఈ) పోస్టుల భర్తీ కోసం టీ ఎస్ పీ ఎస్ సీ ద్వారా ఈ నెల 08 , 09 వ తేదీలలో జరుగనున్న రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 08 వ తేదీన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఏ.ఈ.ఈ పోస్టులకు, 09 వ తేదీన మెకానికల్ అండ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ఏ.ఈ.ఈ పోస్టులకు రాత పరీక్ష జరుగుతుందని వివరించారు. ఉదయం 10.00 నుండి 12.30 గంటల వరకు జరిగే పేపర్-1 పరీక్షకు సంబంధించి అభ్యర్థులు ఉదయం 9.30 గంటలలోపు కేంద్రాల వద్దకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించబడరని అన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.00 గంటల వరకు జరిగే పేపర్-2 పరీక్షకు గాను మధ్యాహ్నం 2.00 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రం లోనికి అనుమతిస్తారని అన్నారు. కావున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్మూర్ మండలం చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల, నిజామాబాద్ నగరానికి ఆనుకుని మానిక్ బండార్ వద్ద గల కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫర్ వుమెన్(కిట్స్), నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోధన్ రోడ్డులో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ (నాలెడ్జి పార్క్) కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ జి.మధుసూదన్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం ఉషాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు వెడల్పు



కంకర దస్ట్ వేసి వదిలేసిన రోడ్డు

- రాజకీయ సమీకరణాల మధ్య ముదురుతున్న రోడ్డు వివాదం
- 55, 45, 40 ఫీట్ల మధ్య నలుగుతున్న వైనం
- కోర్టుకెళ్లిన పలువురు బాధితులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ఒక అడుగు ముందుకు.. మూడు అడుగల వెనక్కు అన్న చందంగా మారింది. రోడ్డు విస్తరణ చేపట్టే అంశంపై గత కొన్ని రోజులుగా వివాదాలు రాజుకున్నాయి. అటు వీడీసి.. ఇటు రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఇండ్లు కోల్పోతున్న వారు అధికారుల చుట్టూ తిరుగుతుండటంతో పనులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రభుత్వం 55 ఫీట్లకు రోడ్డు మంజూరు చేయగా.. 45 ఫీట్లకు నిర్మిస్తే సరిపోతదని వీడీసీ పేర్కొంటుండగా.. 40 ఫీట్లకు కుదిస్తే ఎవరికీ ఎలాంటి ఆస్తినష్టమూ వాటిల్లదని మరో వాదన ఉంది. దీంతో పనులు ప్రారంభించి నిలిపివేయడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.

మండల కేంద్రాల్లో రోడ్డు విస్తరణ, డివైడర్‌ల నిర్మాణ, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. దీంట్లో భాగంగా ముప్కాల్ మండల కేంద్రం గుండా గతంలో వెళ్లిన 7వ నెంబర్ జాతీయ రహదారిపై తాజాగా రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరైయ్యాయి. 55 ఫీట్లుగా రోడ్డు విస్తరణ చేపట్టేందుకు నిధులు మంజూరు కాగా.. విస్తరణపై వివాదాలు తలెత్తాయి. 45 ఫీట్ల వరకు విస్తరణ చేపడితే సరిపోతుందని వీడీసీ భావిస్తుండగా.. 40 ఫీట్ల మేర చేపట్టాలని పలు రాజకీయ పార్టీల నాయకులు సూచిస్తున్నారు. 45 ఫీట్ల మేర విస్తరిస్తే సుమారు 9 కుటుంబాలు వారి ఇండ్లను పూర్తిగా కోల్పోనుండగా.. మరో 15 ఇండ్లకు పాక్షికంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఇండ్లు కోల్పోతున్న వారు సైతం కోర్టుకెళ్లారు. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు నిలిచిపోయాయి.



రోడ్డు పనులు ఆగడంతో నిలిచిన కల్వర్టు, డ్రయినేజీల నిర్మాణం

మధ్యలో నిలిచిన పనులు.. వాహనదారుల ఇబ్బందులు

ప్రస్తుతం కొన్ని రోజులుగా ముప్కాల్‌లో నిర్మాణ పనులు మధ్యలో నిలిపి వేయడంతో అటు ప్రయాణికులు, ఇటు మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెడల్పు నిర్మాణ పనుల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఒకవైపు, స్థానిక రాజకీయ నాయకుల మాట మరోవైపు, రోడ్డు పనుల్లో నివాసాలు కోల్పోతున్న వారు మరొదిక్కుగా మారి ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండడంతో రోడ్డు పనులు ప్రస్తుతం ఆగిపోయి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అనునిత్యం మెండుగా జనాలు, వాహనదారులు సంచరించే దారి లో రోడ్డు నిర్మాణ పనులు నిలిపి వేయడం సరైంది కాదంటు న్నారు. రోడ్డుపై పోసిన కంకర వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండడంతో పనులు ముమ్మరంగా సాగించి రోడ్డు పనులు పూర్తి అయ్యేలా చూడాలని మండల వాసులు అధికారులను ఈ సందర్భంగా కోరుతున్నారు. రెండు చోట్ల అనగా వైన్స్ పరిధి, బస్టాండ్ పరిధిలో బిడ్జి పనులు సైతం మధ్యలో నిలిపివేశారు. దాంతో వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే వరకు రోడ్డు పనులు ప్రారంభించరా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులకు అడిగేతే సరైన సమాధానం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరోవైపు రోడ్డు పనులు నడుస్తున్న సమయంలో డ్రైనేజీ పనుల వ్యవస్థ కూడా అధ్వాన్నంగా తయారైంది. డ్రైనేజీ పనులు మధ్యలో నిలిపివేయడం ద్వారా మురికి నీరు ఒక దగ్గర నిలుస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతుంది. సమస్యను పరిష్కరించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, ఆర్ అండ్ బీ ఏఈ, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల జాడ తెలియక మండల వాసులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. ఇకనైనా అధికారులు, మండల ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వెడల్పు నిర్మాణ పనుల్లో నివాసాలు కోల్పోతున్న వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరించి రోడ్డు పనులు కొనసాగించేలా చొరవ చూపాలని కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు
శ్రీనివాస్ గౌడ్. ముప్కాల్

రోడ్డు పనులు నిలిచినా అధికారులు పట్టించుకోవడం లేదు. డస్ట్, కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్తున్న క్రమంలో దుమ్ము లేస్తుండటంతో ఇబ్బంది పడుతున్నాం. రోడ్డుకు ఇరువైపులా పనులు (రోడ్డు మధ్యలో) నుంచి కొనసాగుతున్న వేళా వ్యాపారస్తులు, ఇంటి యజమానులు ఒకరినొకరు అధికారులకు ఫిర్యాదులు చేసుకోవడంతో వెడల్పు పనులు ఆగిపోయాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి పనులు చేపట్టాలి.

త్వరలో పూర్తి చేస్తాం
వినీత్, ఆర్ అండ్ బీ, ఏఈ, ముప్కాల్

మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా నిలిచిన డ్రైనేజీ పనులు రెండు, మూడు రోజుల్లో మొదలుపెడతాం. రోడ్డు పనులు ఆగడం వల్ల మురికికాలువ పనులు నిలిచిపోయాయి. అతి తొందరలోనే రోడ్డు వెడల్పు పనులు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చేస్తాం. మండల వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.

ప్రభుత్వాల విధానాలపై నేడు సెమినార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా మధ్యతరగతి రంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రశ్నించిన వారిపై, సంఘాలపై, నిరంకుశంగా వ్యవహరించటం లాంటి విధానాలపై చర్చించేందుకు ఈనెల 5న శుక్రవారం నిజామాబాద్‌లోని ప్రెస్ క్లబ్ నందు సెమినార్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కే. రామ్మోహన్రావు తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా ప్రముఖ రాజకీయ, ఆర్థిక రంగాల విశ్లేషకులు ఎస్ వీరయ్య హాజరవుతున్నారని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నాయకులు అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. అధిక సంఖ్యలో మధ్యతరగతి ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లంచం తీసుకున్న ఎమ్మెల్యే పేర్లు వెల్లడించండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దళిత బంధు పథకంలో లంచం తీసుకున్న ఎమ్మెల్యే పేర్లు వెల్లడించాలని శివప్రసాద్ అన్నారు. భారతీయ జనతా ఎస్సీ మోర్చ జిల్లా శాఖ అధ్యర్యంలో జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, బిజెపి నాయకులతో కలిసి సౌత్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబంధు లబ్ధిదారుల వద్ద నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా ఉందని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా విడుదల చేయించి, ఆ ఎమ్మెల్యేలను పదవి నుండి తొలగించి, దళిత బంధు లబ్ధిదారుల నుండి లంచం తీసుకున్న ఎమ్మెల్యేలపై వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ ఎమ్మెల్యే లపై ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుమార్, సందీప్, శిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల ర్యాలీ, మానవహారం

- మహాత్ముల విగ్రహాలకు భీంగల్‌లో పాతతాలుక పరిధిలోని జేపీఎస్‌ల వినతి
- సమస్యలు పరిష్కరించాలని ఇందల్‌వాయి మండల సర్వసభ్య సమావేశంలో వేడుకోలు

నవతెలంగాణ-భీంగల్/డిచ్‌పల్లి

జూనియర్ పంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం 7వ రోజు భీంగల్ పాత తాలుక పరిధిలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, సిరికొండ, ఏర్గట్ల, భీంగల్ మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్మికులు ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. మండల పరిషత్ ఆఫీసు నుండి ర్యాలీగా వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. జాతీయ నాయకుల విగ్రహాల వద్ద మానవహారం నిర్వహించారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో నినాదాలు చేసి నిరసనలు తెలిపారు.


డిచ్‌పల్లి: మా సమస్యలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళండని కోరుతూ మండల సర్వసభ్య సమావేశంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, వైస్ ఎంపిపి బుసని అంజయ్య, ఎంపిడిఓ రాములు నాయక్‌కు వేడుకుంటు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల జేపీఎస్ అధ్యక్షులు బి నాగేష్, కార్యదర్శి అశ్వంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన తామందరం ఆపనులను భుజస్కంధాలపై వేసుకుని ముందుండి ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని, గ్రామాలను ముందంజలో నిలిపామన్నారు. ఇంత చేస్తున్న తమపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షపు ధోరణితో చూస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే సీనియర్ అసిస్టెంట్ పేస్కేలుతో క్రమబద్ధీ కరించాలని డిమాండ్ చేశారు. నాలుగు ఏళ్ల ప్రొబేషన్ పీరియడ్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి సర్వీస్ రిజిస్టర్ మొదలు పెట్టాలని పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపిఎస్‌గా కన్వర్టు చేసి రెగ్యులర్ చేయాలని వివరించారు. సమావేశంలో కోశాధికారి మహేష్, ఉపాధ్యక్షులు శ్వేత, సలహాదారులు పాశం అశోక్, భరత్ పాల్గొన్నారు.



భీంగల్ : మానవహారంగా ఏర్పడ్డ జీపీఎస్‌లు

మే పుష్పం విరబూసింది

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ నగరంలోని వినాయక నగం టీబి సెంటర్లో కోఆర్డినేటర్ గా పనిచేసే రవిగౌడ్ ఇంట్లో మే పుష్పం విరబూసింది. పుష్పాన్ని కాలనీవాసులు ఆసక్తిగా తిలకించారు. దీంతో వారిల్లు సందడిగా మారింది.

ఆర్థిక సహాయం చెక్కులు అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్న నాయకులు

మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు బి. ఉమాకి రూ.70 వేలు, పి. రాజశ్రీ కి రూ.21వేల ఆర్థిక సాయం చెక్కులను పంచాయతీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల్లా రాజన్న, ఎస్సీ సెల్ మండల నాయకులు పాలెపు రవి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జి. నరేందర్, యూత్ ప్రెసిడెంట్ రాకేష్, ప్రసాద్, మహేష్, రాజేశ్వర్, శంకర్, గోవర్ధన్, బాబులా ల్, అనిల్, నవనీత్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పేదింటి ఆడపిల్లలకు వరం



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేస్తున్న బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-సిరికొండ

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడపిల్లలకు గొప్ప వరమని ధర్పల్లి జడ్పిటిసి జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 18 గ్రామాలకు సంబంధించి 115 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కోటి 15 లక్షల 13వేల 430 రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలావత్ సంగీత, రాజేందర్, జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, తహసీల్దార్ గబ్బర్సియా ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ తెరాస మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అదనంగా హమాలీ ఛార్జీలు అడుగుతున్నరు

- సొసైటీకి తరలివచ్చిన సికింద్రాపూర్ రైతులు

నవతెలంగాణ భీంగల్

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో కొనుగోలుకేంద్రంలో తూకంలో జాప్యం చేస్తు హమాలీ చార్జీల పేరుతో రైతుల నుండి సంచికి 2 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు గురువారం పట్టణకేంద్రంలోని సొసైటీకి తరలివచ్చారు. హమాలీ చార్జీ 35 రూపాయలకు అదనంగా సంచికి 2 రూపాయలు ఇవ్వాలని లేకుంటే లారీలు లోడ్ చేసుకోవడం లేదని సెంటర్ నిర్వాహకులు చెబుతున్నారని చైర్మన్‌కు తెలిపారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. చైర్మన్, సెక్రటరీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తిరిగి వెళ్లారు.

హక్కులకోసం సంఘటిత పోరాటమే మార్గం

- సిఐటియు నాయకులు రమేష్ బాబు

నవతెలంగాణ-భీంగల్

కార్మికుల హక్కులు కాపాడుకునేందకు సంఘటిత పోరాటామే మార్గమని సిఐటియు జిల్లా నాయకులు రమేష్ బాబు పిలుపు నిచ్చారు. మేడే వారోత్సవాలలో బాగంగా భీంగల్ పట్టణకేంద్రంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తు కార్మికులకు ఉపాది లేకుండా చేస్తు పొట్టకొడుతుందన్నారు. దీనిని తిప్పికొట్టేందుకు కార్మికవర్గం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు బడ్జెట్‌లో ప్రతియేటా కోత పెడుతుందని దీంతో గర్భిణీ, బాలింతలు పౌష్టికమైన ఆహారం అందించలేకపోతున్నారని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రమీల, భాగ్యలక్ష్మి, చంద్రకళ తదితరులున్నారు



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఆలయానికి వెళ్లేదెలా?

- నడకదారి సరిగాలేక ఇబ్బందులు

నవతెలంగాణ-మోపాల్



గుంతలు, బురదమయమైన రోడ్డు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోగల మాధవనగర్ సాయిబాబా టెంపుల్ వెళ్లే మార్గం చాలా దయనీయంగా మారింది. టెంపుల్ దగ్గర రైల్వే బ్రిడ్జ్ పనులు నడుస్తున్న కూడా భక్తులకు ప్రత్యామ్నాయం చూపలేదు. గుడికి వెళ్లే మార్గం గుంతలతో ఉండడంవల్ల భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం నడక మార్గం కూడా సరిగా లేకపోవడం మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల చాలామంది కిందపడిపోతున్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయం మార్గం వేస్తూ కనీసం కాలినడకన వెళ్లే భక్తులకైనా దారి బాగు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు

మధ్యాహ్న భోజ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నిజామాబాద్ జిల్లాకేంద్రం లోని సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజనం జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన అధ్యక్షురాలు చామంతి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. విద్యార్థికి ఏడు రూపాయలు, హై స్కూల్ పిల్లలకు 8 రూపాయల స్లాబ్‌రేటు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన 3000 రూపాయల వేతన జీవో వెంటనే పాస్ చేయాలని, జిల్లాలో నాలుగు నెలల నుండి బిల్లులు రావడంలేదన్నారు. జిల్లాలో పేరుకున్న నాలుగు కోట్ల డబ్బులు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని, కోడుగుడ్డు ఖర్చును ప్రభుత్వమే భరించాలని, స్లాబ్ రేట్లు ఒక విద్యార్థికి 15 రూపాయలు చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సెలవుల అనంతరం బిల్లులు రాకపోతే పెద్దఎత్తున జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సుజాత, సురేందర్ రెడ్డి, సాయమ్మ రజియా బేగం, గంగాధర్, సుశీల, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు, కలిగోట్, మునిపల్లి గ్రామాల్లో గతకొన్ని రోజుల క్రితం చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను, యాక్సిడెంట్‌లో గాయపడిన కార్యకర్తలను లక్ష్మాపూర్ విలేజ్ మాజీ ఉప సర్పంచ్ గట్టు ముత్తెన్నను మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రెసిడెంట్ చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొప్పరి వినోద్, జనరల్ సెక్రటరీ అభిలాష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ పుప్పాల గంగాధర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించండి

- ఎమ్మెల్యేకు విన్నవించిన మండల సర్పంచులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అభివద్ధి పనులకు చేసిన పనుల పెండింగ్ బిల్లులు ఇప్పించాలని శాసనసభ్యులు ఆర్టీసీ చైర్మన్‌కు మండలంలోని పలువురు సర్పంచులు విన్నవించుకున్నట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పుప్పల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అభివద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తూ పెండింగ్ బిల్లులను వెంటనే వచ్చేలా చేస్తానని మాట ఇచ్చారని సర్పంచులు తెలిపారు. ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు రబ్బ వెంకట్ సురేష్, బాలకిషన్, దేవరాజ్, బాలయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి పిల్లల ప్రాణాలను కాపాడండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా రక్తదానం చేసి పిల్లల ప్రాణాలను కాపాడాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో చిన్న పిల్లలకు తలసేమియా చికిత్స నాలుగు నెలల నుండి ప్రారంభించామని తెలిపారు. ఇది జిల్లా వారికే కాకుండా ఇతర జిల్లా నుండి వచ్చిన వారికి కూడా ఉచిత చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. తల సేమియా చికిత్స కోసం పేషెంట్లు పెరగడం ద్వారా రక్తం కొరత ఏర్పడుతుందన్నారు. కావున స్వచంద రక్తదానం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో కూడా చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ప్రస్తుతం ఎండాకాలం సమయంలో తల సేమియా కొరకు చికిత్స పొందుతున్న చిన్నపిల్లలు శరీరం ఎండకు డీహైడ్రేటుకు చెంది శరీరంలో రక్తకణాలు చనిపోయి శరీరంలో రక్తం తక్కువ అవుతుందని తెలిపారు. అప్పుడు తప్పనిసరిగా రక్తం ఎక్కించాల్సి వస్తుందని, ఇతర జిల్లాల నుండి తలసేమియా బాధితులు రావడంతో రోజురోజుకు సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు రక్తం ఇవ్వాలనుకున్నవారు నేరుగా నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ కి వచ్చి రక్తదానం చేయవచ్చని తెలిపారు.

లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్న ఆకుల లలిత

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్టపై గల లక్ష్మినరసింహస్వామిని తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం సంక్షేమ బోర్డు చైర్మన్ ఆకుల లలిత కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈమె వెంట కొమరవెల్లి నిత్యన్నదాన ట్రస్ట్ జిల్లా డైరెక్టర్ ఉన్నారు.

నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కొందరికి సహాయం చేసేలా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని జక్రాన్ పల్లి ఎంపిటిసి రూపాల గంగారెడ్డి అన్నారని జక్రాన్ పల్లి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మోతె సాయిలు తెలిపారు. కూతురు అనిలా రెడ్డి పుట్టిన రోజు సదర్భంగా గురువారం గ్రామంలోగల కొంత మందికి నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణి చేశారని చెప్పారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని చిక్లి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించినట్లుగానే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా గ్రామ అభివద్ధి కమిటీ, ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారికి కుంకుమార్చన, కళ్యాణ మహోత్సవం, రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు.. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాభివద్ధి కమిటీ సభ్యులు భోజన్న, గంగాధర్, ఉప సర్పంచ్ ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్, భూరోల్ల సతీష్, దిమెరి సాయిలు, అజార్ నాగేష్, నడిపి రాజన్న, దేవేందర్, నవీన్, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

- కాపర్ వైర్లు చోరీ
- 8.40లక్షల నష్టం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల శివారులో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పొలాలవద్ద ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి అందులో ఉన్న ఆయిల్, కాపర్ వైర్ల చోరీ చేశారు. ఇందులో ఏర్గట్ల రైతులకు నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు, తొర్తికి చెందినవి మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసానికి గురైనట్లు ఆ ప్రాంత రైతులు తెలిపారు. కేవలం 300 మీటర్ల దూరంలో ఒకే ప్రాంతంలో ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవడం గమనార్హం. అధిక వర్షంతో పంటలు నష్టపోయి ఒకపక్క మేము బాధపడుతుంటే జరిగిన ఘటనతో మరింత నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. దుండగులను పట్టుకొని న్యాయం చేయాలని రైతులు పోలీసులను కోరారు. రైతులు నష్టపోయిన ఏడు ట్రాన్స్‌ఫార్మర్ల విలువ ఒక్కొక్కటి1లక్షా 20 వేలు మొత్తంగా 8 లక్షల 40 వేల రూపాయలుగా ఉంటుందని ఏర్గట్ల విద్యుత్ ఏఈ సురేష్ అంచనా వేసి తెలిపారు. ఘటనా స్థలాలను ఏఎస్సై లక్కోర గంగాధర్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుండగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మాపై కనికరం చూపరా..

- వీవోఏల వినతి
- కమ్మర్‌పల్లి సమ్మెకు ప్రజాపంథా నాయకుల మద్దతు



డిచ్‌పల్లి: వినతిపత్రం అందజేస్తున వీఓఏలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/కమ్మర్‌పల్లి

వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, తమపై కొంతైనా కనికరం చూపాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, వైస్ ఎంపిపి బుసని అంజయ్య, ఎంపిడిఓ రాములు నాయక్ లకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వివోఏ ఇందల్‌వాయి మండల అధ్యక్షురాలు సరళ, ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూ.. డిమాండ్ల సాధనకు 11రోజులుగా నిరసనలు, సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలకు ప్రభుత్వం భరోసా కల్పించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు రూ.18 వేలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, అర్హులైన వారందరికీ సీసీలుగా నియమించాలని, యూనిఫామ్ కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 10లక్షల కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని వారన్నారు. అనంతరం ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సమస్యలను ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రికి వివరించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సువర్ణ, సహా కార్యదర్శి పి మమత, కోశాధికారి జి. మమత పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐకెపి వివోఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు గురువారం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ మాట్లాడుతూ వీవోఏల డిమాండ్లు న్యాయమైనవి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అమలుకు వారు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కనీస గౌరవ వేతనం రూ.18వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, రాజా గంగారం, నరసయ్య, ఊట్నూరి అశోక్, మండల ఐకేపీ వీఓఏ ల సంఘం సభ్యులు సుభాష్, మధురిమ, రాజశ్రీ, రజిత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఆర్గుల్ వద్ద ఆటో బోల్తా

- డ్రైవర్ మృతి,
- ఏడుగురికి గాయాలు

నవతెలంగాణ-జక్రాన్ పల్లి



ఆటో బోల్తాపడిన ప్రదేశం

మండలంలోని అర్గుల్ గ్రామ శివారులో ఆటో బోల్తా పడి ఒకరు మృతిచెందగా మరో ఏడుగురు గాయపడ్డారు. ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం... మండలంలోని కలిగొట్ గ్రామానికి చెందిన ఏడుగురు మహిళలు ఆలూరు మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను పలకరించడానికి వెళ్తున్నారు. అర్గుల్ గ్రామ శివారుకు రాగానే ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్న అందరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటో డ్రైవర్ భోజన్న (45) తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మతి చెందాడు. ఏడుగురు మహిళలకు ఎటువంటి ప్రమాదం లేదని సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. గాయపడిన మహిళ కొడుకు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మద్దతు ధరకే తడిసిన, మొలకెత్తిన ధాన్యం కొనాలి

ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మద్దతు ధరలకే తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యంతో పాటు పచ్చిధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఏఐకెఎంఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. గురువారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులుగా కురుస్తున్న వానలకు, వడగళ్ళ వానలకు రైతులు చేతికొచ్చిన పంటలు నష్టపోయారని తెలిపారు. కల్లాలలో ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. ధాన్యం మొలకెత్తిందని, రంగు మారిందని, పొలాలలో ధాన్యం నేలరాలి పోయిందని, సరైన ఫ్లాట్ ఫారంలు లేక తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులు పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని దీంతో పాటు పచ్చిధాన్యాన్ని కూడా మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు నిధి కింద, నిధులను విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. నష్టపరిహారం ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం 20వేల రెండు కలిపి 40వేలు రైతులకు ఇవ్వాలని, పంటల అప్పుల రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు రైతులకు ఇవ్వాలని అన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతుబంధు రైతు బీమా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ ఏఐకెఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ కొటార్మూ రూ తిరుమల కాలనీ లో వెంకటేశ్వర ఆలయ 36వ వార్షిక కళ్యాణ వార్షిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు.. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నదానం, తిరు వీధిలలో స్వామివారిని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ పురోహితులు కత్రాజి పెద్ద గంగారం గురువారం తెలిపారు. భక్తులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.

ఉర్దూలో అబ్దుల్ ఖుద్దూస్‌కు పీహెచ్ డీ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని ఉర్దూ విభాగంలో పరిశోధక విద్యార్థి మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ కు పిహెచ్ డి ప్రధానం చేశారు. సూపర్ వైజార్ డాక్టర్ గుల్ ఈ రానా పర్యవేక్షణలో "యూసఫ్ నజీమ్ బాహ్యసి యాత్ తంజ్ ఓ మీజాహ్ నిగార్ " అనే అంశంపైన పరిశోధన చేసిన అబ్దుల్ ఖుద్దుస్ గురువారం ఏర్పాటు చేసిన వైవా లో సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఎక్సర్నల్ ఎగ్జామినర్‌గా ఎస్ వి యూనివర్సిటీ,తిరుపతి ప్రొఫెసర్ మహమ్మద్ నిసార్ అహ్మద్ వ్యవహరించారు. డీన్ ప్రొఫెసర్ కనకయ్య, ఉర్దూ విభాగం అధ్యాపకులు అబ్దుల్ ఖవికి అభినందనలు తెలిపారు.

హనుమాన్ మందిర అభివృద్ధికి ఎమ్మెల్యే విరాళం



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలోని హనుమాన్ మందిరం అభివృద్ధికి ఎమ్మెల్యే హన్మంత్ షిండే రూ.లక్షా 10వేల చెక్కును విరాళంగా మాజీ మార్కెట్ చైర్మెన్ కర్రేవార్ సాయాగౌడ్‌తో పంపించి సర్పంచ్ కరిలి పటేల్‌కు గురువారం అందించారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కపిల్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే హన్మంత్‌షిండే గ్రామాలలో సాంప్రదాయలకు అనుకూలంగా ప్రజలకు మద్దతుగా మందిరాలను అభివృద్ధి పర్చడంలో ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. చెక్కును అందించిన వారిలో మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు అశోక్ పటేల్, పండరి, చిన్నఎడ్గి శివాజీపటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

నవతెలంగాణ-దోమకొండ

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ తహసీల్దార్ కౌశికకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న వరి పంటలు అకాల వర్షానికి దెబ్బ తిన్నాయని, ప్రభుత్వం ఎకరానికి ఇరవై వేయిల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేసి పూర్తి ఏ గ్రేడ్ ధరను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి, మధు, సిద్ధరెడ్డి, గోపాల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్



సీఎం కేసీఆర్‌ను కలిసిన బోర్డుమెంబర్

నవతెలంగాణ-లింగంపేట్

తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఢిల్లీలోని బీఆర్ఎస్ భవనంలో రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్ అతిమాముల రామకృష్ణ గుప్తను జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్‌తో కలిసి గురువారం కలిశారు. ముఖ్యమంత్రి పరిచయం చేయించారు. గురువారం ఢిల్లీలోని బీఆర్ఎస్ భవనం ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్ బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకున్ని ముఖ్యమంత్రికి పరిచయం చేయించారు. దీంతో ముఖ్యమంత్రి స్పందించి యువత పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని వివరించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సందర్భం నుంచి ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని చెప్పారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన వార్డ్ సంస్థ ప్రతినిధులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని బాయంపల్లి తండాలోని అమూల్య వృద్ధుల ఆశ్రమాన్ని వార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం సందర్శించారు. అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గిరిజన తండాలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. సందర్శించిన వారిలో రమేష్, రాజమణి, వృద్ధాశ్రమం నిర్వాహకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్

మే 7న హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బి.ఎస్.పి జోనల్ కోఆర్డినేటర్ అర్చన, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగిడి పాండు అన్నారు. గురువారం సాలూర మండలంలోని ఖాజాపూర్, హున్స గ్రామాలలో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మే 7వ తేదీన నిర్వహించే తెలంగాణ భరోసా సభకు ముఖ్య అతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయావతి ముఖ్యఅతిథిగా వస్తున్నారని, కావున బహుజనులందరూ ఏకమై ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని, కావున బహుజనులంతా ఈ సభను అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు భూషణ్, కోశాధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

రైతుల కష్టాన్ని గుర్తించి నష్టపరిహారం అందించాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి



మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న మోహన్‌రెడ్డి, రైతులు

నవతెలంగాణ-రామారెడ్డి

ఆరుగాలం కష్టించి పండించిన రైతన్న పంటను అకాల వర్షాల వల్ల నష్టపోవడంతో పాటు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున, రైతుల కష్టాన్ని గుర్తించాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఎకరాకు రూ.30వేలు అందించాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఉప్పల్‌వాయిలో వరి కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పినా కేటీఆర్, ప్రతి జిల్లాలో కూడా తడిసిన ధాన్యాన్ని నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని, కల్లబొల్లి మాటలు చెప్పకుండా, మోసపూరిత హామీలు ఇవ్వకుండా, నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నం రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కూతురు పెండ్లికి ఆర్థిక సాయం



నూతన వధూవరులతో ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జర్నలిస్టు కాశీగొల్ల గంగాధర్, సవిత దంపతుల రెండవ కుమార్తె సుష్మ వివాహం అదే గ్రామానికి చెందిన సునీల్‌తో ఎడపల్లి మండల కేంద్రంలోని వీఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కాగా వివాహ వేడుకలకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ సతీమణి ఫాతిమా అయోష బేగం, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎడపల్లి ప్రెస్‌క్లబ్ తరపున బాధిత కుటుంబానికి రూ.11,116 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి అయోషా ఫాతిమా బేగం రూ.5వేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి తన వంతుగా రూ.5వేలు అందజేశారు.

సర్వీసును క్రమబద్ధీకరించాలి

- జీపీ కార్యదర్శుల డిమాండ్
- ఏడవ రోజుకు సమ్మె
- పలుచోట్ల నిరసనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం



పిట్లం : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు



గాంధారిలో..

పిట్లం : జూనియర్ పంచాయతీ సెక్రెటరీల సర్వీస్‌లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన శాంతియుత సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ మూడు సంవత్సరాలకు పూర్తి కావాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో సంవత్సర కాలం పాటు పొడిగించినా ఆ కాలాన్ని పూర్తి చేసినప్పటికీ తమ సర్వీసును క్రమబద్ధీకరణ చేయవలసి ఉండగా ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబించడం బాధాకరమన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్ల నిమిత్తం శాంతియుత సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడం విచారకరమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

వినూత్న నిరసన

గాంధారి : జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మె 7వ రోజు కొనసాగింది. మహిళా కార్యదర్శులు మెహందీ వేసి నిరసన తెలిపారు. అదేవిధంగా బెలూన్లపై డిమాండ్‌లు రాసి గాలిలో వదిలారు. ప్రభుత్వం వెంటనే 4 సంవత్సరాల కాలన్ని, సర్వీసుగా గుర్తించి వెంటనే గ్రేడ్ 4 సెక్రెటరీగా చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె..

తాద్వాయి : తమ సమస్యలు పరిష్కరించాలని, తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె గురువారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం వారికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయమైనదని, గ్రామాలకు ఏది అవసరమున్నా.. ముందుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులేనని, అలాంటి వారిని రెగ్యులరైజ్ చేయకుండా రోడ్డుపైకి వచ్చేంతలా చేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

బోధన్ : తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె గురువారం ఏడవ రోజు కొనసాగింది. ఈ సమ్మె బోధన్ డివిజన్లోని 9 మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తరలివచ్చి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు యూనియన్ నాయకులు రాజేశ్వర్, రాజీవ్ గాంధీ, బాలకృష్ణ, మహేందర్, శైలజ, హరిత, రవి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : జూనియర్ పంచాయతీ, ఔట్సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్యదర్శులు అందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పిరియడ్‌లో భాగంగా పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్, ఓపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

11వ రోజుకు వీవోఏల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

వర్ని : చందూర్, వర్ని ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గౌరవ వేతనం పెంచాలని నినాదాలు చేశారు. ఈ సమ్మెలో మహేష్, జగపతి, గిరి సాయిలు, మహిళా వీవోఏలు పాల్గొన్నారు.

వీవోఏలకు సంఘీభావం తెలిపిన నాయకులు నన్నేసాబ్

కోటగిరి : ప్రతినెల మహిళా సంఘాల ద్వారా బ్యాంకులకు సకాలంలో రుణాలు చెల్లించి మహిళా సాధికారతకు పాటుపడే ఈవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని గత 11 రోజుల నుంచి నిరవధికంగా సమ్మె చేస్తున్న వీవోఏలకు సీఐటీయూ నాయకులు నన్నేసాబ్, సీపీఐ(ఎం) నాయకులు నాగనాథ్ సంఘీభావం తెలిపారు.

వీవోఏల సమ్మెకు బీజేపీ నాయకుల సంఘీభావం..



వర్నిలో నిరసన

బోధన్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏల సమ్మెకు బీజేపీ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడపాటి ప్రకాష్‌రెడ్డి గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీవోలకు కనీస వేతనాలు నెలకు రూ.18వేలు, ఉద్యోగ భద్రత పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాలకు ఈ నెల 23 తేదీ వరకు పావలా వడ్డీ చెల్లించాలని, అర్హులైన వారిని సీసీలుగా గుర్తించాలని, వీవోలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మారోజీ సుధాకర్ చారి, బోధన్ మండలాధ్యక్షులు మోస్రా పోశెట్టి, బీజేపీ ప్రధాన కార్యదర్శులు వాసు, ప్రవీణ్, సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, రామరాజు, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుంత గంగాధర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు సూరి, మనోహర్, ఎర్రం శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం



నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండల కేంద్రానికి చెందిన దొండుబాయి బుధవారం రాత్రి ఒకటిన్నర గంటల సమయంలో ఇంట్లో గొడవ పెట్టుకుని బయటికి వెళ్ళింది. ఇంతవరకూ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎంపీపీ



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలంలోని సంగెం గ్రామంలో దుర్కి సహకార సంఘం అధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పాల్త్య విఠల్, సొసైటీ చైర్మన్ దివిటీ శ్రీనివాస్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాల్త్య విఠల్ మాట్లాడుతూ.. దేశానికి అన్నంపెట్టే రైతన్నను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలబడుతున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. రైతు నష్టపోవద్దనే మొక్కజొన్న పంటకు మద్దతు ధర రూ.1962 ఇచ్చి రైతులందరికీ అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. కావున నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్దేశించిన పద్ధతి ప్రకారం తేమశాతం ఉండేలా చూసుకోవాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని, రైతులు మొక్కజొన్నను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రంలో కనీస మద్దతు ధరకు విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల్త్య లక్ష్మీ విఠల్, జిల్లా రైతు అధ్యక్షుడు సాయిలు యాదవ్, సొసైటీ కార్యదర్శి గంగారాం, డాక్టర్ శివదయల్, సొసైటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి
- పంట నష్టపోయిన రైతులకు పరామర్శ

నవతెలంగాణ-బోధన్



రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా గ్రామాలలో ఆయన రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షాలకు ఎండిపోయిన పంటలు తడిసిపోయి మొలకలు వచ్చాయని పలువురు రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అలాగే ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యానికి కనీస మద్దతు అందించాలన్నారు. వరి కోత యంత్రాలు ఇష్టరీతినా డబ్బులు వసూలు చేయకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. లేనియెడల వరి కోత యంత్రాలు తిరగనివ్వమని హెచ్చరించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేసేలా తాను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్టు పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు హున్స సొసైటీ చైర్మన్ మందర్న రవి, మాజీ ఎంపీటీసీ చీలశంకర్, ఖాజాపూర్ అశోక్, నవీన్, రవీందర్‌రెడ్డి, పాషా మోహినోద్దీన్ ఉన్నారు.

ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీలుగా జూనియర్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-బోధన్

గ్రామపంచాయతీలో నాలుగు సంవత్సరాలుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ గత 7 రోజులుగా సమ్మెకు వెళ్లడంతో పంచాయతీలలో కార్యదర్శిలు లేకుండా పోయారు. దాంతో ప్రభుత్వం ఖాళీగా ఉన్నచోట జూనియర్ అసిస్టెంట్లను, సీనియర్ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులను రెండు మూడు గ్రామాలకు చొప్పున ఇన్చార్జి కార్యదర్శులుగా నియమించారు. బోధన్ మండలంలో నలుగురు జూనియర్ అసిస్టెంట్లను, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులను పలు పంచాయతీలకు ఇంచార్జిలుగా నియమించారు. అమ్దాపూర్ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సాయిలు, రాజీవ్‌నగర్ తండా ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి, అలాగే బిల్లాల్ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి సురేష్ గౌడ్‌ను అమ్దాపూర్, ఊట్పల్లి ఇన్చార్జి కార్యదర్శిగా, ఫత్తేపూర్ పంచాయతీ కార్యదర్శి మద్దిలేటిని హంగర్గా, కోప్పర్గా ఇంచార్జ్ కార్యదర్శిగా, జాడీజ మాల్వార్ కార్యదర్శి దయాకర్‌రెడ్డిని మావంది కలాన్, మావందిఖుర్దు ఇంచార్జ్ కార్యదర్శిగా, కల్దుర్కి పంచాయతీ కార్యదర్శి సునీతను రాంపూర్, సిద్దాపూర్ ఇన్చార్జ్ కార్యదర్శిగా, మందర్న కార్యదర్శి శ్రీనివాస్‌ను ఖాజాపూర్, హున్స ఇన్చార్జ్ కార్యదర్శిగా, నాగన్‌పల్లి కార్యదర్శి రాధారాణిని కొప్పర్తి క్యాంప్, సాలూరు క్యాంప్ ఇన్చార్జి కార్యదర్శిగా, పెంటాకలన్ కార్యదర్శి రేఖను బర్దిపూర్, భూలక్ష్మి క్యాంప్ ఇంచార్జి కార్యదర్శిగా, పెంటఖుర్దు జీపీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న నీరడి బాబును బండరుపల్లి ఇన్చార్జి కార్యదర్శిగా, పెంటాఖుర్దు పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌ను లంగ్డాపూర్, పెగడపల్లి ఇంచార్జ్ కార్యదర్శిగా, పెంటఖుర్దు క్యాంప్ కార్యదర్శి సద్గుణాను సాలంపాడ్ క్యాంప్, సాలంపాడ్ ఇంచార్జ్ కార్యదర్శిగా, సాలురా జీపీ జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న శిల్పను కుమ్మన్‌పల్లి ఇన్చార్జి కార్యదర్శిగా, సంగెం పంచాయతీ కార్యదర్శి గణేష్‌ను భవానిపేట్, మినార్‌పల్లి ఇన్చార్జి కార్యదర్శిగా, తగ్గెల్లి పంచాయతీ కార్యదర్శి గంగమల్లయ్యను బిక్నెల్లి, ఖండ్గాం ఇన్చార్జి కార్యదర్శిగా, బోధన్ ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్‌ను ఎరాజ్‌పల్లి ఇన్చార్జి కార్యదర్శిగా అధికారులు నియమించారు.

ముస్తాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ఏపీఎం శ్రీనివాస్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ముస్తాపూర్‌లో ఇందిరా క్రాంతి పథకం వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మాలకమ్మరి మమతా వివేకానంద చేతుల మీదుగా గురువారం ప్రారంభించినట్టు ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు.

గ్రామ మహిళా సంఘం ముందుకు రావడం మహిళా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ అన్నారు. మహిళలు పురుషులతో పోటీపడడానికి నిదర్శనం అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆమె సూచించారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ రాజారెడ్డి, కేంద్రం ఇంచార్జ్ లక్ష్మణ్, గ్రామ ఉపాధ్యక్షురాలు నస్కంటి లక్ష్మి, రైతులు పెద్ది సాయిలు, పెద్ది సత్తయ్య, చాకలి గంగారాం, బిట్ల రాజు, జూకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రైతుబీమా తరహాలో గీత కార్మికులకు కార్మిక బీమాను కేసీఆర్ ప్రవేశ పెట్టడంతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గీత కార్మికులు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నసురుల్లాబాద్ గీత కార్మికుడు పండరి గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని, ఇప్పటికే పింఛన్, కల్లు అద్దెలు, బాకాయిల మాఫీ, మద్యం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గౌరవించారని అన్నారు. తాజాగా గౌడన్నలకు ధీమా కల్పించడానికి రైతుబంధు తరహాలో గీత కార్మికులకు బీమా కల్పించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. గీత కార్మికుడు అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే బాధితుడికి ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని కోరారు. గీత కార్మికులకు కార్మిక బీమా ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాయగౌడ్, నర్సింలుగౌడ్, యాదగిరిగౌడ్, రమాగౌడ్, మల్లేశం గౌడ్, బాలమల్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల లోని చింతామణి తాండ గ్రామ పంచాయతీకి చెందిన భూక్య గణేష్ వైద్య ఖర్చుల కోసం ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో కరెంట్ మెకానిక్ పని చేసుకుంటున్న గణేష్ ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా హఠాత్తుగా విద్యుత్ ఘాతానికి గురయ్యారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న సునీల్ కుమార్ వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని సునీల్ యువసేన సభ్యుల ద్వారా పంపించారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి గ్రామానికి చెందిన రజక సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబీకులకు బీఆర్ఎస్ నాయకులు రూ.5000 ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబీకులను ఓదార్చారు.



ఆర్థికసాయం అందజేస్తున్న మధు

పక్షివాలని ప్రాణాంతకచెట్టు

- ఏపుగా పెరిగిన కోనో కార్పస్ చెట్లు
- తొలగించి వేరే మొక్కలు నాటడంలో తాత్సారం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

కోనో కార్పస్ చెట్టు.. పక్షి వాలని ప్రాణాంతక చెట్టు అని ఇటీవల తేలింది. కాగా హరితహారంలో భాగంగా గతంలో పెద్దఎత్తున వీటిని నాటారు. ఈ చెట్ల వల్ల ఆస్తమా, అలర్జీలు తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో వీటిపై రాష్ట్ర ప్రభుత్వం నిషేదం విధించింది. వాటిని తొలగించి వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలని సూచించింది. అయితే పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా కోనో కార్పస్ చెట్లు ఉన్నా తొలగించడంలో తాత్సారం చేస్తున్నారు.

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సర్వీస్ రోడ్ల ఇరువైపులా సుందరీకరణ కోసం వీటిని విరివిగా నాటారు. అయితే వీటితో పర్యావరణానికి పలు విధాలుగా విఘాతం కలుగుతుందని ముఖ్యంగా మండల ప్రజలకు శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని నష్టం కలగ చేస్తుందని పరిశోధకులు అంటున్నారు. ప్రస్తుతం పెద్దకొడప్‌గల్‌లో రోడ్డుకు ఇరువైపులా సుందరీకరణ కోసం ఈ మొక్కలను పెంచుతున్నారు. నిటారుగా ఏపుగా పెరిగి నిత్యం పచ్చదనంతో కళకళలాడే ఈ మొక్క తన దుర్బుస భావనతో ఇప్పుడు వార్తల్లోకి ఎక్కింది.

కోనో కార్పస్ కథ..

కోనో కార్పస్ మొక్కల్లో అనేక ఉపజాతులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉష్ణ మండలాల ప్రాంతంలో తీర ప్రాంతాల్లో మాడసముద్ర నదులు కలిసే ముఖ్య ద్వారాలు వద్ద ఉండే అడవుల్లో ఇవి పెరుగుతాయి. వీటిని మంగ్రూప్ మొక్కలని పిలుస్తారు. తీరప్రాంతాల్లో పెరగడం వల్ల నిత్యం ప్రవాహాలను తట్టుకునేందుకు వీలుగా వీటి వేరులను బూరదలోకి అనేక కిలోమీటర్ల లోతుకు వెళ్లి నాటుకొని పోతాయి. మొక్కలకు స్థిరాత్వాన్ని ఇస్తాయి. ఫలితంగా తీర ప్రాంతాల్లోని నీటి ప్రహాహాలను వేగాన్ని ఇవి అడ్డుకుంటాయి. తక్కువ కాలంలో ఎక్కువగా పెరగడం వేర్లు లోతుకు పాతుకపోవడంతో ఇది ప్రతి రూపులోనూ పచ్చదనంతో కలకలలాడుతూ ఉంది. ఈ గుణమే దీని అనేక దేశాలకు విస్తరించేలా చేసింది. ఆఫ్రికా, ఆసియా దేశాల్లోని మున్సిపాల్టీలు కార్పొరేషన్లలో ఈ మొక్కను సుందరీకరణలకు వినియోగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా మధ్యలో నాటడం వల్ల పరిసర ప్రాంతాలు పచ్చదనంతో నిండిపోతున్నాయి. వారాల వ్యవధిలో మొక్కలు ఎక్కువగా పెరుగుతుండడంతో మండల కేంద్రంలో పాటు అనేక గ్రామాలలో కూడా ఈ మొక్కలను నాటారు. హరితహారంలోనూ దీని నాటి తున్నారా ఇది దుష్పరిమానాలను గుర్తించిన ప్రభుత్వం వీటిని హరితహారంలో నాటద్దు అని నర్సరీలలో పెంచద్దు అని జిల్లా డిఆర్డిఓ విభాగాలు ఆదేశించింది. క్షేత్రస్థాయిలో ఈ ఆదేశాలు సరిగ్గా అమలు కావడం లేదు. వెంటనే ఈ మొక్కలను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.



రోడ్డుకు ఇరువైపులా నాటిన కోనోకార్పస్

పర్యావరణ వ్యవస్థలో ఎటువంటి ఉపయోగం లేని మొక్క ఇది కోనో కార్పస్ మొక్క పుష్పాల నుంచి వచ్చే వెలుపడే ఉప్పొడి వల్ల అలర్జీ శ్వాసకోశ ఆస్తమా సమస్యలు వస్తున్నాయని పరిశోధకులకు పరిశోధనలో తేలిందని వీటి వేర్లలో భూమిలోకి పాతుకపోతూ ఉన్నాయి. ఈ మొక్కలతో కీటకాలు పక్షులు కు ఎలాంటి ఉపయోగం లేదని వీటిపై పక్షులు గుళ్ళు కట్టుకోవు వీటి పువ్వులపై సీతాకోక చిలుకలు వాలవు ఏ జంతువు దీన్ని ఆకలికి తీర్చదు. పర్యావరణ వ్యవస్థలో ఈ మొక్కతో ఎలాంటి ఉపయోగం లేకపోగా అనేక చెడు వ్యాధులు మాత్రం కలగజేస్తుంది.

మొక్కలు నాటడం నిలిపివేశాం

కొడప్‌గల్ సర్పంచ్ తిరుమలరెడ్డి



కోనో కార్పస్ మొక్కలు నాటడం పర్యావరణానికి అంత మంచిది కాదని తెలిసిన తరువాత ఈ మొక్కలు నాటడం హరితహారంలో భాగంగా నిలిపివేశాతం. ఈ చెట్లను తొలగించేందుకు ఉన్నతాధికారుల అనుమతి తీసుకుంటాం. తొలగించిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటుతాం.

పునుగు పిల్ల హల్‌చల్

నవతెలంగాణ-నసురుల్లబాద్



నసురుల్లాబాద్ మండల కేంద్రంలో పునుగుపిల్లి గురువారం హల్‌చల్ మాజీ ఆర్టీసీ డ్రైవర్ బాలమల్లు ఇంటి వేప చెట్టుపై సంచరించిన పిల్ల.. అక్కడి వీధులల్లో తిరిగింది. అది ఏ జంతువో తెలియక గ్రామస్తులు భయాందోళనకు గురైయ్యారు. పునుగు పిల్లిని చూసిందుకై గ్రామస్తులు తరలివచ్చారు. గ్రామంలోకి ఏదో జంతువు వచ్చిందని అందరూ ఆందోళనకు గురయ్యారు. దాన్ని పట్టడానికి ప్రయత్నం చేసినా చెట్టు కొమ్మలపై ఉండడంతో పట్టుకోలేకపోయారు. చివరకు పునుగుపల్లి కిందికి దూకి బాత్రూంలోకి చొరబడింది. అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. కాగా సాయంత్రం అయినా ఎవరూ రాకపోవడంతో స్థానికులు పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇది ఏ జంతువో తెలియక రకరకాల పేర్లతో పిలిచారు. కాగా ఇది ఎక్కువగా తిరుపతిలోని అటవీ ప్రాంతంలో ఉంటాయని అటవీ అధికారులు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఎడపల్లి

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మల గంగాధర్ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అకాల వర్షంతో నష్టపోయిన పంట పరిశీలన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను తహసీల్దార్ బావయ్య, మండల వ్యవసాయ అధికారి నాగేందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నెమిలి గ్రామంలో భాస్కర్ అనే రైతు పొలంలో పరిశీలించారు. మంగళవారం, బుధవారం కురిసిన భారీవర్షంతో భాస్కర్‌కు చెందిన మూడెకరాల పంట పొలం పూర్తిగా దెబ్బతిందని, దీనితో అధికారులు నేడు పరిశీలించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అకాల వర్షంతో మొక్కజొన్న వరి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. తీవ్రంగా పంట నష్టపోయిన రైతులు సంబంధిత ఏఈఓలను కలిసి వివరాలు అందజేయాలని అన్నారు. గ్రామాల్లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పంటనష్టం అంచనాలను తయారు చేసి తద్వారా ఉన్నతాధికారులకు నివేదికను పంపాలని సూచించారు. ఈ పంటల పరిశీలనలో కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ హనుమాన్లు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాను, రైతు భాస్కర్ తదితరులున్నారు.

హత్యకేసులో ఇద్దరు రిమాండ్

- వివరాలు వెల్లడించిన ఏసీపీ



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని కారేపల్లి గ్రామంలో బంతిలాల్‌ను హత్య చేసిన నిందితులలో ఇద్దరిని పట్టుకుని రిమాండ్‌కు తరలించగా ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఆర్మూర్ ఏసిపి ప్రభాకర్ తెలిపారు. గురువారం భీంగల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తమ ఇంటికి వెళ్లే దారిలో అడ్డంగా పొయ్యిల కట్టెలు వేశారని వాట్సప్‌లో మెసెజ్ చేశాడని మనసులో పెట్టుకున్న మంగ్య, బార్య లలిత, దేవిచంద్ దేవి చంద్, భార్య లావణ్య, తల్లి అంబలిదేవి మృతుడు ఇంటికి వెళ్లారన్నారు. అక్కడ లేకపోవడంతో గ్రామంలోని దుకాణం వద్ద ఉన్న బంతిలాల్‌పై మూకుమ్మడిగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. ఈ ఘటనపై మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. భీంగల్ ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి, సిబ్బంది మంగ్య, దేవిచంద్‌లను గురువారం సుదర్శన్‌నగర్ తాండ వద్ద పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి తెలిపారు. ముగ్గురు పరారీలో ఉన్నారని, రిమాండ్ చేసిన నిందితులను మళ్లీ పోలీసు కష్టడిలోకి తీసుకుని దర్యాప్తు చేపట్టన్నుట్లు ఏసిపి తెలిపారు.

కేసీఆర్‌కు ఎన్నికల మీద శ్రద్ధ తప్ప ఉద్యోగుల మీద లేదు


- ధన్‌పాల్ సూర్యనారాయణ
- జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేసీఆర్‌కు ఉద్యోగులు అంటే లెక్కనే లేదని, ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, కాంట్రాక్టు ఉద్యోగుల మీద లేకపోవడం బాధాకరమని ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్‌లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి (జేపిఎస్)ల ధర్నా లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ఫామ్ హౌస్‌కే పరిమితయిందని, ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు. ఉద్యోగులు రోడ్డుఎక్కించే పరిస్థితికి తీసుకువచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ మాట్లాడే ప్రతిమాట అబద్ధమని, నిత్యం ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని, జేపీఎస్ వారిని వెంటనే రెగ్యులర్ చేయకపోతే బీజేపీ తరఫున ఉద్యమించి పోరాడుతామని, బిజెపి తరఫున వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కేసీఆర్‌కు ఉద్యోగులు అంటే లెక్కనే లేదని, సీఎం కేసీఆర్ వెంటనే జేపీఎస్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి వారి వెంట పోరాడుతుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, జేపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

కుక్కల దాడి

- ముగ్గురు చిన్నారులకు గాయాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో కుక్కల బెడద తీవ్రమవుతోంది. గుంపులుగా కాలనీల్లో సంచరిస్తూ అటుగా వెళ్తున్న వారిపై దాడులకు తెగబడుతున్నాయి. తాజాగా నగరంలోని గాయత్రి నగర్‌లో వీధి కుక్కలు చిన్న పిల్లలపై దాడి చేసి కరిచాయి. దీంతో ముగ్గురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. నగరంలో కుక్కల సంఖ్య పెరిగిందని, వాటిని సంఖ్యను నివారించేందుకు మున్సిపల్ వారు చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.



భద్రతా విషయంలో నిర్లక్ష్యం వహించొద్దు

- ఎస్ఈ రమేష్ బాబు

నవతెలంగాణ-గాంధారి

విద్యుత్ సిబ్బంది భద్రతా విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని ఎస్ఈ రమేష్ బాబు తెలిపారు. గురువారం గాంధారి మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బంది భద్రతా విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని, ఒకవేళ నిర్లక్ష్యం వహిస్తే నిండు ప్రాణాలకే ప్రమాదమని తెలిపారు. వినియోగదారులు తడిచేతులతో విద్యుత్ స్విచ్ బోర్డులను తాకవద్దని, వ్యవసాయ బోర్ల వద్ద కెపాసిటర్ బిగించాలని, సర్వీస్ వైర్లు మరమ్మతులు నిర్వహిం చవద్దని, ఏదైనా ఇబ్బంది ఉంటే విద్యుత్ సిబ్బంది చే చేయించాలని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజు వైర్లు, అనధికారికంగా విద్యుత్ ఏబీ స్విచ్ ఆపరేట్ చేయవద్దన్నారు.

సమావేశంలో డీఈ గణేష్, డీఈ టెక్నికల్, ఏఈ సతీష్‌రెడ్డి, సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, లైన్‌మెన్ కొండల్‌రెడ్డి, జూనియర్ లైన్‌మెన్లు శ్రీనివాస్, స్వామి, విద్యుత్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఈ రమేష్ బాబు

మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

- సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాల ఆమోదం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల అభివృద్ధికి అధికారులు తమవంతుగా సహాయ సహకారాలు అందజేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ బాధావత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనుల వివరాలను సభ దృష్టికి తీసుకుని వచ్చారు. గత కొన్ని రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు గాను వరి ధాన్యంతోపాటు ఇతర పంటలు, మామిడి తదితర వాటికి నష్టం వాటిల్లిందని తమకు సమాచారం అందిన వెంటనే పరిశీలిస్తూ నష్ట పరిహారం కోసం అధికారులకు నివేదిక అందజేస్తున్నా మన్నారు సోమవారం మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో వడగళ్ల వాన పడడంతో చేతికి వచ్చిన పంట నేలవాలిందని ఎంపిటిసి చింతల దాస్ సభ దృష్టికి తీసుకుని వచ్చారు. క్షేత్రస్థాయి పర్యటన చేసి నష్టపోయిన వారికి న్యాయం చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ చూడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంకుప్పలు వర్షంతో తడవకుండా కవర్లుకప్పి కాపాడు కోవాలని, ఇప్పటికే మండలంలో ఐదు మెట్రిక్ టన్నుల పైబడిన తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరి స్తున్న తీరుపై ఎంపిపి,, సర్పంచులు, , ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏడిఏకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందిచరని ఆయన తీరుపై సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కలెక్టర్కు నివేదిక పంపనట్లు ఎంపీపీ బాధావత్ రమేష్ నాయక్ తెలిపారు. మండలంలోని సంస్థాన్ సిర్నపల్లిలో 11 కెవి విద్యుత్ లైన్ తొలగించాలని ఏడాదిన్నర క్రితం 10 శాతం డబ్బులు చెల్లించిన ఇప్పటికీ అతిగతి లేదని సర్పంచ్ తేలు విజయ్ కుమార్ సభ దృష్టికి తీసుకుని వచ్చారు. వర్షాకాలం పంట పొలాల వద్ద ఉన్న బోరు మోటర్ల వద్ద రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని షాక్ వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ముందుగా విద్యుత్ వైర్లను సరి చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించే విధంగా సర్పంచులు, ఎంపీటీసీలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈలు సభకు వివరించారు. ఇప్పటికే మంజులైన వాటిలో కొన్ని పనులు ప్రారంభం కాలేదని ఈ నెలలో ప్రారంభించి పూర్తి చేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు కేంద్రాలకు వచ్చినప్పు డల్లా ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమా చారం ఇవ్వడం లేదని ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి దాపురించిందని కొన్ని సెంటర్లలో గర్భిణీలకు వచ్చే గుడ్లు బియ్యం అందజేయడం లేదని వైస్ ఎంపీపీ అంజయ్య అంగన్వాడి సూపర్వైజర్ల దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం ఇందల్వాయి మండలకేంద్రంలో రోజు వేలసంఖ్యలో బస్సుల్లో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని ప్రయాణికులతో బస్సుస్టాండ్ సరిపోకపోవడంతో నూతన బస్టాండ్ ను అన్ని హంగులతో నిర్మించే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మానం కాపిని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు అందజేస్తామని ఎంపీపీ రమేష్ నాయక్ వివరించారు. సమావేశంలో ఎంపీడీవో రాములు నాయక్, తహసీల్దార్ రోజా, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ నాయక్, ఏఈలు దీప్ చంద్, శివ, మాధురి, మనోహర్ తోపాటు ఆయా శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తేనే అంగన్‌వాడీలకు న్యాయం

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అతిథులుగా అంగన్వాడి అసోసియేషన్ కేంద్ర సంఘ బాధ్యులు నిర్మల, శ్రీలత, విజయలక్ష్మి హాజరయ్యారు. అనంతరం నిజామాబాద్ జిల్లా అంగన్వాడి ఉద్యోగుల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన జిల్లా అధ్యక్షురాలిగా తార, కార్యదర్శిగా అనురాధ, కోశాధికారిగా లక్ష్మి తో 16 మందితో కూడిన నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులందరికీ చైర్మన్ అలుకకిషన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో గడపగడపకు చేరవేసే అంగన్వాడి టీచర్లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఉత్తర్వులు ఇచ్చిన నాడే మీకు నిజమైన న్యాయం జరిగినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన ఉద్యోగులకు విజయ పత్రాలను అందజేశారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ పక్షాన గౌరవ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ కిషన్‌ని, టీఎన్జీవో బాధ్యులను అంగన్వాడి అసోసియేషన్ కేంద్ర సంఘం బాధ్యులందరినీ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా బాధ్యులతోపాటు కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి, టీఎన్జీవో మాజీ కార్యదర్శి, ఆడిట్ ఆఫీసర్ సంఘం అమృత్ కుమార్, టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జావర్ హుస్సేన్, జాకీర్, సత్యం, సంజీవయ్య, ఉమా కిరణ్ తదితరులు హాజరయ్యారు.



ఎన్నికైన అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ కమిటీ

తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు



వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-తాడ్వాయి

వర్షానికి చేతికొచ్చిన పంట దెబ్బతిన్నందున ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా మ్యాచర్‌తో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కామారెడ్డి జిల్లా రైతులు గురువారం కలెక్టర్ జితెష్ వి పాటిల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ధాన్యం ఆరబెట్టడం కష్టంగా మారిందని, కావున ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మ్యాచర్, పొల్లు, మొలకెత్తినవి అని తేడా లేకుండా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. వడగండ్ల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వందశాతం పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50వేలు, 70 శాతం నష్టపోయిన రైతులకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూశాఖ ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పరచి, పారదర్శకమైన నివేదిక తయారు చేయాలన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లోనుకాకుండా నిజమైన రైతులకు త్వరగా డబ్బులు చెల్లించాలని వారు కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో రైతు ఐక్యవేదిక కమిటీ సభ్యులు ఎం.రాజయ్య, మల్లయ్య, రాజు, నాగరాజు, రాములు, సాయిలు, స్వామి, ఎల్లయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఊట్పల్లి గ్రామానికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు గత వారం క్రితం అర్సపల్లి వద్ద కూలీ పనికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ బాధిత కుటుంబాలను బోధన్ నియోజకవర్గ బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, మేడపాటి ప్రకాష్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఉట్‌పల్లి గ్రామానికి చెందిన దియావత్ శ్యామ్, గణపతి, దియావత్ యశ్వంత్, రత్నావత్ ప్రశాంత్, రుడావత్ రేఖ నిరుపేదలు రోజు కూలీ పనికి వెళ్లి తిరిగి వచ్చే దారిలో అర్సపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి వెంట బోధన్ మండలాధ్యక్షులు మోస్రా పోశెట్టి, ప్రధాన కార్యదర్శి విట్టల్‌గౌడ్, ఉపసర్పంచ్ రాధాకృష్ణ, జిల్లకర్ర ప్రవీణ్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, గోపాల్, సుమన్, పవన్, సాయిరెడ్డి, శివ, శ్రీను, గంగారెడ్డి, సాయి రెడ్డి, సాయిలు, లక్ష్మణ్ ఖాజా తదితరులున్నారు.